## 112. సూరహ్ అల్- ఇ'ఖ్లా'స్

سُورَةُ الإِخْلَاص

అల్-ఇ'ఖ్లా'స్: The Purity, దృఢ విశ్వాసం. దీని మరో పేరు సూరహ్ అత్-తౌ'హీద్ - Unity, ఏక దైవత్వం. దీనిపేరు దీని తాత్పర్యం నుండి తీసుకోబడింది. ఈ సూరహ్ ఖుర్ఆన్ యొక్క సారం అనబడుతుంది. దైవప్రవక్త ('స'అస) దీనిని 1/3 ఖుర్ఆన్ అన్నారు. ఈ సూరహ్‌ను రాత్రిపూట చదవమని ప్రోత్సహించారు. ('స'హీ'హ్ బు'ఖారీ). ముష్రికులు దైవప్రవక్త ('స'అస)ను నీ ప్రభువు లక్షణాలు చెప్పమని ప్రశ్నించినప్పుడు ఈ సూరహ్ అవతరింపజేయబడింది (ముస్నద్ అ'హ్మద్ 5/133-134). ఈ సూరహ్ మొదటి మక్కా కాలంలో అవతరింపజేయబడింది. కొందరు 'స'హాబీలు ప్రతి రక'అత్‌లో ఇతర సూరాహ్‌ల తరువాత ఈ సూరహ్‌ను చదివేవారు. దానికి దైవప్రవక్త ('స'అస) అన్నారు: "ఈ సూరహ్ పట్ల మీ ప్రేమ మిమ్మల్ని స్వర్గంలో ప్రవేశింప జేస్తుంది." (బు'ఖారీ, ముస్లిం). ఇందులో **4 ఆయతులు** ఉన్నాయి.

బِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

**అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో**

قُلْ هُوَ اللّٰهُ اَحَدٌ ①

**1**. ఇలా అను: "ఆయనే అల్లాహ్! ఏకైకుడు.[1]

اَللّٰهُ الصَّمَدُ ②

**2**. "అల్లాహ్! ఎవరి అక్కరా లేనివాడు.[2]

لَمْ يَلِدْ ۙ وَلَمْ يُوْلَدْ ③

**3**. "ఆయనకు సంతానంలేదు (బిడ్డలను కనడు) మరియు ఆయన కూడా ఎవరి సంతానమూ (ఎవరికీ జన్మించిన వాడునూ) కాడు.

وَلَمْ يَكُنْ لَّهٗ كُفُوًا اَحَدٌ ④

**4**. "మరియు (సర్వ లోకాలలో) ఆయనతో పోల్చదగినది ఏదీ లేదు."[3]

---

**1**. అ'హదున్: The One and Alone, ఏకైకుడు.

**2**. అ'స్సమదు: Absolute, Eternal, Besought of All, to Whom obedience is rendered. Without whom no affair is accomplished. సమస్త వ్యవహారాలు తన మీదనే ఆధారపడి ఉన్నవాడు, నిత్యుడు, శాశ్వితుడు, నిరంతరుడు. అందరూ ఆయనపై ఆధారపడి ఉన్నారు. ఆయనకు ఎవ్వరి అక్కర లేదు. ఆయన నిరపేక్షాపరుడు. ఇది అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లలో ఒకటి.

**3**. లైస క మిస్'లిహీ షయ్'ఉన్' 42:11. ఒక 'హదీస్'ఖుద్సీ: "మానవుడు నన్ను దూషిస్తాడు, అంటే నాకు సంతానాన్నిఅంటగడతాడు. వాస్తవానికి నేను, ఒక్కడను, అద్వితీయుడను. ఎవరి అక్కరలేనివాడను, నేనెవ్వరినీ కనలేదు మరియు నేను కూడా ఎవ్వరికీ పుట్టలేదు. నాకు సరిసమానమైనవాడుగానీ నాతో పోల్చదగినవాడుగానీ ఎవ్వడూలేడు," ('స. బు'ఖారీ).